ప్రజాశక్తి

ఆదివారం 4 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

షాక్‌కు గురయ్యాం...

- జీవితంలో ఇంత భయంకర ఘటన చూడలేదు
- విజయవాడ చేరిన పది మంది రైలు ప్రమాద బాధితులు

విజయవాడ రైల్వే స్టేషన్‌లో బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయవాడప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ అర్బన్

తమ జీవితంలో ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ చూడలేదని ఒడిశా రైలు ప్రమాదంలో సురక్షితంగా భయటపడి విజయవాడ చేరుకున్న ప్రయాణీకులు ఎస్.కుమార్‌దాస్, మహుల్‌దాస్, మందిరాదాస్, రఘుబాబు, బిందుశ్రీ, రాంబాబు, మానస, బిశ్వాస్ లక్ష్మి, అబుఖసీంలష్కర్, హృదయానంద్ కన్నీటి పర్యంతమయ్యారు. ఒడిశా బాలేశ్వర్ జిల్లాలో శుక్రవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. కోరమండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు యాక్సిడెంట్‌కు గురయ్యాయి. ఈ దుర్ఘటనలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. విజయవాడలో దిగాల్సిన ప్రయాణికుల్లో 10 మంది శనివారం రాత్రి సురక్షితంగా చేరుకున్నారు. ఘటనా స్థలం నుంచి బాధితులను వారి ప్రాంతాలకు తరలించేందుకు ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-భద్రఖ్ రైలును రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. దీనిలో బాధితులను విజయవాడకు రాత్రి 9:30 గంటలకు చేర్చారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గురైన రైలులో ప్రయాణించిన వారు మాట్లాడుతూ క్షణాల్లో మూడు రైళ్లు ప్రమాదానికి గురికావటం, ఘటన సమయంలో పెద్ద శబ్ధాలు రావటం, బోగీలు పైకి లేవటం, ఆర్తనాదాలతో తాము ఒక్కసారిగా షాక్‌కు గురయ్యామన్నారు. తాము కూడా ఇక చనిపోతామనే భయం వేసిందన్నారు. ప్రమాణీకుల బంధువులు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వచ్చి క్షతగాత్రులను తీసుకెళ్లారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు దేవినేని అవినాష్, విజయవాడ రైల్వేశాఖ అధికారులు వెళ్లి క్షేమంగా చేరుకున్న ప్రయాణీకులను పరామర్శించారు. ఘటనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం నాయకులు బాధితులకు స్నాక్స్ ఏర్పాటు చేశారు.

ప్రమాద ఘటనపై ఎన్టీఆర్, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రెండు జిల్లాలకు చెందిన ప్రయాణికుల వివరాలు సేకరించేందుకు యంత్రాంగం తలమునకలైంది. విజయవాడ, మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ప్రమాదంలో జిల్లాకు చెందిన వారు ఎవరైనా ఉంటే వారి సమాచారం, వివరాల కోసం 0866-2575833 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. (మిగతా 6లో)

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు విజయవాడలో శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. పరీక్షలకు 1,307 మంది అభ్యర్థులకు 981 మంది హాజరవ్వగా 326 మంది గైర్హాజరయ్యారు. కొత్తపేటలోని కెబిఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్క్రిప్టివ్ ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను ఉదయం పది గంటల (మిగతా 6లో)

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

13న రాష్ట్రస్థాయి అండర్-19 చెస్ టోర్నమెంట్

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, చుక్కపల్లి అరుణ్‌కుమార్, రామన్న తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

చేగువేరా 95వ జయంతి సందర్భంగా ఈ నెల 13న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి అండర్-19 ఒపెన్ చేగువేరా మెమోరియల్ చెస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు 'చే' మెమోరియల్ చెస్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, అధ్యక్షులు చుక్కపల్లి అరుణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రామన్న తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్, విజయవాడ చెస్ అసోసియేషన్ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో చెస్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ అనేది మనిషి మేధస్సు, విద్యా శిక్షణ కోసం సమర్థవంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని చేగువేర అనేవారని, అందుకే యువతలో స్ఫూర్తిని నింపడానికి చేగువేరా పేరుతో చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన రూ.40 వేలు విలువైన నగదు బహుమతులు ఉంటాయన్నారు. చెస్ పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ మెడల్స్, సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు. ఓవర్‌అల్ క్యాటగిరీ మొదటి మూడు స్థానాలతో పాటు, ఎనిమిది క్యాటగిరీలలో గెలుపొందిన వారికి ట్రోఫీ అందజేస్తామన్నారు. 19 సంవత్సరాల్లోపు యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు రూ.200 చెల్లించి www.apchess.org ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నుండి ఎం.రాజీవ్, అక్బర్‌పాషా, నిర్వాహక కమిటీ సభ్యులు డి.రమాదేవి, కె.యస్.యస్.ప్రసాద్, టి.క్రాంతికిరణ్, కె.శ్రీనివాస్, యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని 11 వార్డులో బూత్ కన్వీనర్ సయ్యద్ రసూల్ ఆధ్వర్యంలో టిడిపి మహానాడు 2023 మేనిఫెస్టోలోని ప్రచురించిన వివిధ పథకాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పథకాల గురించి వార్డులో ఓటర్లకు , ఇంటింటికి తిరిగి వాటిని గురించి వివరిస్తూ నాయకులు పర్యటించారు. భవితకు భరోసా ఇస్తూ వార్డులో ఆరు పథకాలకు సంబంధించిన వివిధ అంశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం, తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ సత్తార్, సయ్యద్ అబ్దుల్లా పాల్గొన్నారు.

రైలు ప్రమాదం తీవ్ర బాధాకరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఒడిశాలో జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఘోర రైలు ప్రమాదం తీవ్రబాధాకరమని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలాసోర్ జిల్లా బహనగర్ బజార్ స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి సమయంలో గూడ్స్ రైలును ఢీకొని జరిగిన ప్రమాదంలో వందల సంఖ్యలో పైగా ప్రయాణికులు మృత్యువాత పడటం ఎంతో బాధాకరమైన విషయమన్నారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత భయానకమైనదన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలియజేస్తున్నాను. అలాగే మరణించినవారిలో ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని దెబ్బలు తగిలినవారికి తగిన వైద్యం అందించి వారికి కూడా ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాసు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు చెరుకు ఆనందరావు మాజీ పంచాయితీ మెంబర్లు రాగాల రాము పోతురాజు థామస్ పాల్ పాల్గొన్నారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాళ్లకు శాస్త్ర చికిత్స జరిగి నడవలేని స్థితిలో ఉన్న హోంగార్డ్ రతన రాజు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ పిల్లల స్కూల్ ఫీజు నిమిత్తమై దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయవాడ పోలీస్ వారి తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం పాప స్కూల్ ఫీజు నిమిత్తం శరివాకం అందజేశారు. గ్రూప్ సభ్యులు టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ పద్వీ, క్రైమ్ కానిస్టేబుల్ అవినాష్ ఆర్థిక సహాయం రతన్ రాజుకు అందించడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న దీవెన ఫౌండేషన్ వారికి రతన రాజు ధన్యవాదాలు తెలిపారు.

కేన్సర్ రోగికి సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బెల్లంకొండ సత్యనారాయణ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని సామాజిక వేత్త బొలిగొర్ల రమేష్ యాదవ్ విషయాన్ని పుంగనూరు వాసి, రాజకీయ వేత్త బోడె రామచంద్ర యాదవ్‌కు తెలియజేయగా రామచంద్ర యాదవ్ వెంటనే స్పందించి వారి బందం ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మ మధుసూదన్ రావు, రాచబంటి సత్య శేఖరు, గుమ్మా చంద్ర శేఖర్, మర్తీ రమేష్, గుమ్మ వెంకటేష్ పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు

నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

ప్రజాశక్తి-కంచికచర్ల : గుట్టు చప్పుడు కాకుండా పోలీస్‌ల కళ్లు కప్పి తమ ఆటలు సాగించాలనుకున్న మధ్యప్రదేశ్ కు చెందిన స్లగ్లర్ల ఆటను కంచికచర్ల పోలీసుల రట్టు చేశారు. కొంతకాలంగా ఒరిస్సా నుంచి గంజాయిని అక్రమంగా తరలిస్తు ముందుగానే కొందరు వ్యక్తులు బేరం కుదుర్చుకొని విక్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈనెల2వ తేదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో కంచికచర్ల పోలీసులకు రాజమండ్రి నుండి భోపాల్‌కు గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. మండలంలోని కీసర టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టిన పోలీసులు బొలేరో వాహనం తనిఖీ చేయగా నిండుగా గంజాయితో నింపిన నాలుగు బస్తాల లభ్యమయ్యాయి. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కంచికచర్ల పోలీస్ స్టేషన్ తరలించారు శుక్రవారం కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి జనార్దన్ నాయుడు కేసు వివరాలు వెల్లడించారు. ఈ కేసులో భోపాల్ కు చెందిన ఇర్షాద్ షా, రాజమండ్రి కి చెందిన లంబే అలియాస్ డుంబ్రు అనే వ్యక్తితో బేరం కుదుర్చుకొని ఆవిద్ షేక్,ఆసింఖాన్,ఇర్షాన్ ఖాన్ లను రాజమండ్రి నుండి భోపాలకు గంజాయి తీసుకువచ్చేందుకు నియమించాడన్నారు. పథకం ప్రకారం రాజమండ్రిలో గంజాయి కొనుగోలు చేసి భోపాలు తీసుకు వెళుతూ మార్గమధ్యలో కంచికచర్ల పోలీసులకు చిక్కారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద మూడువేల రూపాయలు నగదు, నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేశామని ఏసిపి తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని ఏసిపి అన్నారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నామని మిగిలిన ఇద్దరి వ్యక్తుల కోసం గాలిస్తున్నామని, కేసు దర్యాప్తులో ఉందని ఆయన అన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ ను ఎస్ఐ సుబ్రహ్మణ్యంను ఆయన అభినందించారు.

పూర్వ హిందూ హైస్కూల్ విద్యార్థుల అన్నదానం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక వన్‌టౌన్‌లోని ఎస్‌కెపివివి హిందూ హైస్కూలు 10వ తరగతి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో హిందూ హైస్కూలు సమీపంలోని లెనిన్ భవన్ వద్ద ఈ వేసవిలో గత 50 రోజులుగా నిత్యం చిక్కని మజ్జిగ, పండ్ల రసాలను ప్రజలకు అందచేస్తున్నారు. కాగా శనివారం పచ్చిపులుసు వెంకటశివప్రసాద్ ఆధ్వర్యములో పేదలకు 120 మందికి పెరుగన్నం, వెజ్ బిర్యానీ, స్వీట్, అలాగే పెరుగు చట్నీలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతు భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమములు తమ స్కూల్ 1989 బ్యాచ్ 10వ,తరగతి పూర్వ విద్యార్థులు తరుపున చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కారె వెంకట్రావు, సి హెచ్ మారుతిరావు, నాగోతి వాసుదేవరావు, యర్ర అప్పారావు, తోట నిర్మలరావు., దుర్గామల్లేశ్వరరావు, వెంకట్, పూల శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు. పూర్వవిద్యార్థుల ప్రజాసేవను స్థానికులు అభినందించారు.

నేడు దేవినేని వెంకటరమణ వర్ధంతి

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ నియోజకవర్గ నాయకులు, మాజీ మంత్రి, కీర్తిశేషులు దేవినేని వెంకటరమణ వర్ధంతి వేడుకలు ఆదివారం నందిగామ గాంధీ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి దేవినేని రమణ నందిగామ నియోజకవర్గంలో చేసిన అభివద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకాల ద్వారా నందిగామ నియోజకవర్గంలో చివరి భూములకు సైతం సాగునీరు వచ్చే విధంగా రమణ చేసిన కషి మరువలేనిదన్నారు. రమణ వర్ధంతి సందర్భంగా నందిగామ గాంధీ సెంటర్లో, కంచికచర్ల మండల కేంద్రంలో పేద ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న జయంతి

మహిళలు సృజనకు పదును పెట్టాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళలు తమలోని సృజనాత్మక శక్తికి పదును పెట్టినప్పుడు అద్భుతాలు సృష్టిస్తారని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ విజయవాడ రీజయన్ చీఫ్ ప్రొగ్రామ్ మేనేజర్ ఎస్. జయంతి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీసీ ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో వేసవిని పురస్కరించుకొని మహిళలకు, చిన్నారులకు నిర్వహించిన ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం సాయంత్రం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ జయంతి మాట్లాడుతూ మహిళలు సాధించలేనిదంటూ ఏమి లేదన్నారు. ధైర్యంగా ఒక అడుగు ముందుకువేస్తే ఆ ధైర్యం మరో పదడుగులు వేయిస్తుందన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగే ప్రతి మహిళా అద్భుతమైన విజయాలను సాధిస్తుందన్నారు. అటువంటి విజయాలకు ఈ విధమైన శిక్షణా తరగతులు చాలా అండగా ఉంటాయన్నాయన్నారు. మహిళలు తాము నేర్చుకున్న అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రదర్శనలో చాలా చక్కని ప్రతిభను కనబరిచారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల యజమాన్యాన్ని, ముందుకు వచ్చిన మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ శిక్షణను అందిపుచ్చుకొని మరింతగా రాణించే దిశగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇమీస్ ఫార్మాసూటికల్స్ ఎండీ డాక్టర్ వీ. నాగలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జీ కష్ణవేణి, ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ వీ. శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతికాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఘనంగా వార్షిక మహోత్సవాలు

ప్రజాశక్తి నందిగామ : మండలం పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న త్రిశక్తి పీఠంలో శ్రీ కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞానసరస్వతి అమ్మవార్ల ఆలయ ఎనిమిదో వార్షిక మహెూత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. రెండో రోజు శనివారం అర్చక స్వాములు యనమదల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రచార నడుమ గణపతి , వాస్తు పూజ కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు పంచామత అభిషేకాలు, విశేష అర్చనలు, లక్ష్మి పూజ మూలమంత్ర హెూమాది క్రతువులు, సాయంత్రం శాంతి కుంభ స్థాపన మండపార్చన కళాహెూమాలు, దేవతామూర్తులకు నీరాజనం మంత్ర పుష్ప పూజలు జరిగాయి. ఆదివారం జరిగే కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

నేటి నుంచి వెంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్లో వేంచేసివున్న శ్రీపద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థితి శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల పుష్కర (12 వ) బ్రహ్మోత్సవాలు ఈనెల నాలుగవ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. శనివారం శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కళ్యాణ మండపములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి.) ఈ మేరకు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో ఎంతోమంది ప్రముఖులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు పాల్గొంటారని వారు చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ తేదీ ఉదయం సహస్ర కలశ యాత్ర భక్తులచే నిర్వహించడం జరుగుతుందని, కష్ణా నది నుండి పవిత్ర జలాలను తీసుకువచ్చి అనంతరం స్వామివారిని పెండ్లి కుమారుని చేసే కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఐదో తేదీన పలు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే 6వ తేదీ సాయంత్రం ఉదయం సాయంత్రం పలు పూజా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఆరో తేదీనే సాయంత్రం వేళ శ్రీవారి కళ్యాణ మహెూత్సవం అత్యంత ఘనంగా జరుగుతుందని వారు చెప్పారు. ఏడవ తేదీన పూజా కార్యక్రమాలతో పాటు సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారి నగరోత్సవం జరుగుతుందన్నారు. అలాగే 8వతేదీ ఉదయం శ్రవణా నక్షత్రం సందర్భంగా ధవమూర్తికి పంచామత అభిషేకం అనంతరం స్వామివారికి శ్రీ పుష్ప యాగం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేరోజు సాయంత్రం ద్వాదశ ప్రదక్షిణముల అనంతరం శ్రీవారి పవళింపు సేవ కార్యక్రమం జరుగుతుందని వారు వివరించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా భక్తులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు ఈది ఎల్లారావు, తమ్మిన సూర్యకుమారి, కామందుల నరసింహారావు, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వివరాల కరపత్రాల ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

పాఠశాలలు తెరిచేలోపు

నాడు-నేడు పనులు పూర్తి కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గూడూరు : వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరిచేలోపు నాడు నేడు పనులు కచ్చితంగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం గూడూరు మండలంలోని తలకటూరు, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనబడి, నాడు- నేడు రెండో దశలో భాగంగా జరుగుతున్న పలు అభివద్ధి పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.తొలుత జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు గూడూరు మండలం లోని తలకటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి, నాడు- నేడు రెండో దశ పనులను పరిశీలించారు. ఈ పాఠశాలకు కేటాయించిన మొత్తం 68 లక్షల 94 వేల 044 రూపాయల అంచనా వ్యయంలో ఇప్పటివరకు 20 లక్షల 89 వేల 731 రూపాయల వ్యయంతో వివిధ పనులు పూర్తయ్యాయి. అందులో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పర్యవేక్షించారు. నాడు నేడు పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయని సంబంధిత

ఇంజనీర్లను హెచ్చరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బి. సురేష్‌తో మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత ఏర్పడితే వారిలో ఎదుగుదల లోపిస్తుందని ఐరన్ లోపం ఉంటే నేర్చుకునే వేగం తగ్గుతుందని విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య రికార్డును పరిశీలించారు. బలహీనంగా ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి ఐరన్ మాత్రలు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు అందజేస్తున్నారా అని ఏఎన్ఎంను,ఆశా వర్కర్ ను కలెక్టర్ ప్రశ్నించారు. అనంతరం తలకటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న తనకుటూరు-1 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 15 మంది చిన్నారులతో అక్కడ పనిచేస్తున్న అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి. నాగలక్ష్మిని అంగన్వాడి కేంద్రం వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఎత్తు శరీరబరువు, రిజిస్టర్లను, హాజరుపట్టికను కలెక్టర్ పి.రాజాబాబు స్వయంగా పరిశీలించారు. అనంతరం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, తరకుటూరు సర్పంచ్ చిన్నం వెంకట రమణమ్మ, గూడూరు సర్పంచ్ లింగం సులోచన రాణి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా, ఎంఇఒ సత్యసాయి బాబు పాల్గొన్నారు.

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్-2022 నిర్వహించిన పరీక్షల్లో మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని రేమల్లి అక్ష మెరిట్ స్కాలర్షిప్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సుబ్రహ్మణ్యం తెలిపారు. ఒక సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు 48000 స్కాలర్షిప్ పొందడానికి అర్హత సాధించినట్లు తెలిపారు. దీని కషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

కళాభారతి బృందం వారిని సన్మానిస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్లాస్టిక్ వాడక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లపాడు కళ భారతి బందం మెర్రి లైఫ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాభారతి బృందం వారిని అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏజేయల్ నరసిం హారావు, పంచాయతీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : విద్యార్థుల మేథో వికాసానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యతో పాటు ఆటలు కూడా ముఖ్యమని పెదపారుపూడి గ్రంథాలయ పాలకురాలు ఎం వి ఎస్ లక్ష్మి శనివారం అన్నారు. వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు క్యా రమ్స్, సెస్, వైకుంఠపాళీ, లూడో వంటి ఆటలను విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : పదన సామర్థ్యము పెంపొందించేందుకు కథలు బాగా ఉపయో గపడతాయని లైబ్రరీ అధికారిని టీ వాణి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శు క్రవారం విద్యార్థులకు విద్యను సులువుగా అవగాహన పొందేందుకు పలు రకాలుగా వివరించారు. అలాగే వివిధ ఆటలు పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం చల్లని మజ్జిగను అందించినట్లు తెలిపారు.

పెదపారుపూడిలో క్యారమ్స్ ఆడుతున్న చిన్నారులు

చేనేతల సమస్యలు పరిష్కరించాలని 19న ధర్నా

ప్రజాశక్తి-పెడన : చేనేతల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆరు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన రాష్ట్రంలో ఉన్నటువంటి 26 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కోరింది. ఈ మేరకు శనివారం సిపిఎం నాయకులు సజ్జ నాగేశ్వరరావు ఇంటి ఆవరణలోజరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్ట హేమసుందర్రావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు బ్రిటిష్ కాలం నుండి కూడా కొంత సహకారం లభించిందని, కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల పన్నుల పేరుతో చేనేత మనుగడ ప్రశ్నార్థంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి చేనేత సహకార సంఘాలకు రావలసిన కోట్లాది రూపాయలను విడుదల చేయకుండా సంఘాలు దివాలా తీసే స్థితికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. చేనేత కార్మిక సంఘం కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతను ధ్వంసం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చేసే విధంగా చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పంచల నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుసం బాల సుబ్రమణ్యం, జిల్లా కమిటీ సభ్యురాలు నందంచంద్రకళ, సర్వోదయ సొసైటీ అధ్యక్షులు రావూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతపురంలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గడపగడపకు కార్యక్రమాన్ని విజయ వంతం చేస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న కాలనీల నిర్మాణం ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని, జనరంజక పాలనను అందిస్తున్నారని అన్నారు. హనుమంతపురం గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామని, సమస్యలు లేకుండా చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల



సీతారామయ్య, మండల అభివద్ధి అధికారి సుధాప్రవీణ్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, పాతూరు చంద్రపాల్, బండ్లపల్లి శ్యామ్, పెనుముచ్చ రమేష్, మన్నె కిషోర్, ఏనుగు మస్తాన్రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉయ్యూరులో స్వచ్ఛతా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక స్కిల్ హబ్ ఉద్యోగులు, సిబ్బంది, శిక్షణ పొందుతున్నవారు చీపుర్లు చేతబట్టి రోడ్లు శుభ్రం పరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకతను చీఫ్ జనరల్ మేనేజర్ బి.రాణి తెలియజేశారు. జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఎస్ .శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పించన్ అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన మన్న లూరి నాగరత్నం అనారోగ్య కారణంగా విజయ వాడ సౌజన్య హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు. ఆ విషయం తెలుసుకున్న వాలంటీర్ సనక ఉష అక్కడికి వెళ్లి 3000 రూపాయలు వికలాంగుల పెన్షన్ అందజేశారు. అలాగే వైయస్సార్ బీమా కొరకు వేలిముద్ర తీసుకున్నారు. పింఛన్ అందజేయడంతో వృద్ధుడు ఆనందం వ్యక్తం చేశాడు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు రైతు భరోసా కేంద్రం వద్ద సబ్సిడీపై పచ్చిరొట్ట (జీలగ) విత్తనాల పంపిణీ ని జడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి సత్యనారాయణ చేతుల మీదగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీధర్ మాట్లాడుతూ 10 కేజీల జీలగ విత్తనాలు సబ్సిడీపోనూ 395 రూపాయలకు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. కోడూరు మండల పరిధిలోని అన్ని ఆర్.బి.కె ల నందు జీలగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ ఆధార్ కార్డు తీసుకువచ్చి నమోదు చేసుకుని విత్తనాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ తిమ్మన వెంకట నాంచారయ్య, మెండు అర్జునరావు, ఏఈఓపి వి సురేష్ బాబు,విఏఏ లు పి సందీప్, మరియాంబీ, రైతులు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీకొన్న వ్యాన్

- రెండు ఎద్దులు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : 216 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఎద్దులు మతి చెందగా, ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నం శారదా నగర్‌కు చెందిన పులివర్తి వెంకటేశ్వరరావు, పులివర్తి రాజు ఎద్దుల బండిపై లంకపల్లి గ్రామం నుంచి వరిగడ్డి తీసుకెళ్లేందుకు మచిలీపట్నం నుంచి శనివారం ఉదయం బయలుదేరారు. జీలగలగండి కాలనీ వద్దకు వచ్చేసరికి మచిలీపట్నం వైపు నుంచి వస్తున్న టాటా ఏసీ వ్యాన్ వెనుక నుంచి ఎద్దుల బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎద్దుల బండి తునాతనకలు కాగా, రెండు ఎద్దులు ఎఔతి చెందాయి. పులివర్తి వెంకటేశ్వరరావు, పులివర్తి రాజుకు బలమైన గాయాలు కావటంతో స్థానికులు 108 వాహనంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ కాలు విరుగగా, అతన్ని కూడా మచిలీపట్నం తరలించారు. పులివర్తి వెంకటేశ్వరరావు, రాజులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. వెంకటేశ్వరరావు అల్లుడు కొండేటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘శ్రీవాహిని’ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి -తిరువూరు : కాకినాడ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ శాశ్వత అనుబం ధ గుర్తింపు మరియు నాక్ ఏ గ్రేడ్ తో నడపబడుతున్న తిరువూరులోని శ్రీవా హని ఇంజినీరింగ్ కళాశాలకు ఢిల్లీ యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ వారు అటాన్ మాస్ హెూదా(స్వయం ప్రతిపత్తి)కల్పించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు శనివారం విలేకర్ల కు తెలిపారు. కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా కల్పించటం పట్ల కళా శాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరా వు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మ ణ్యం, కరస్పాండెంట్ పోటు నాగేశ్వ రావు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు, వివిధ విభాగతిపతులు సిబ్బంది అభినందన లు తెలిపారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అదనపు సహాయం అందిస్తున్నారని ముస్లిం సోదరులు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కతజ్ఞత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కొక్కరికి 80 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులను కల్పిస్తూ వారికోసం రాష్ట్రవ్యాప్తంగా 14.51 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈ నెల 7వ తేది నుంచి విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

ఎంఎల్ఎ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- నందిగామ : తిరుమల తిరుపతి దేవస్థానం నందు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు స్థానిక పార్టీ నాయకులు,సన్నిహితులతో కలిసి కలియుగ శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు .

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన కోనేరు ఆక్రమణలను దేవాదాయ, నందిగామ రెవెన్యూ అధికారులు తొలగిస్తున్నారు. ఈ మేరకు నందిగామ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ముక్త్యాల రాజా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వందలాది ఎకరాల భూమిని, ఒకప్పటి కెవిఆర్ పాత బస్టాండ్ వద్ద య.1.20 సెంట్లు భూమిని కేటాయించారు. ఇక్కడ మాఘమాసంలో స్వామి వారి కళ్యాణం అనంతరం ఈ కోనేరు లో తెప్పోత్సవం నిర్వహిస్తారు. అయితే కాలక్రమేణా ఈ కోనేరు దాదాపుగా ఆక్రమణలకు గురై నివాస గహాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పడాయి. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ఈ మేరకు ట్రిబ్యునల్ ఆదేశాలు మేరకు దేవాదాయ, నందిగామ రెవెన్యూ అధికారులు శనివారం ఆక్రమణలను దగ్గర ఉండి తొలగించారు.

దోమలను నివారించాలి : కమిషనర్

వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ జయరాం

ప్రజాశక్తి నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో అనాసాగారం నందు శనివారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్. ఎస్ జయరాం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని వీధులలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణ నివారణలో భాగంగా వెక్టార్ కంట్రోల్ మెదడ్స్ ప్రకారం మురుగునీటి కుంటలలో వెక్టో బాక్, పైరిప్రోక్సిన్ లను పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. దోమల లార్వ ఉండే ప్రదేశాలను ముందుగా గుర్తించి, దోమల నివారణకు ఆయిల్ బాల్స్ ను, యం.యల్ ఆయిల్ ను క్రమం తప్పకుండ ప్రతి 11 రోజులకొకసారి పిచికారి చేయించాలని తెలిపారు. తద్వారా దోమల లార్వదశలో చనిపోతుందని తెలిపారు. వార్డులో మంచి నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య గురించి ప్రజలు తెలుపగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం హైవేకి ఆనుకోని వున్నడ్రైయిన్ పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాకలపాటి కిరణ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి జగ్గయ్యపేట మండలంలోని పలు గ్రామపంచాయతీ ల్లో అమలగుచున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరు తెన్నులను పరిశీలించారు. అనంతరం చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్టీఆర్ జిల్లాలోనే డిజిటల్ సేవలలో ఉత్తమ సేవలు అందించిన తక్కెళ్ళపాడు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కె.జయ స్వరూప్‌ని ప్రభుత్వ సలహాదారు నాగార్జున, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మండల అభివద్ధి అధికారి జయచంద్ర గాంధీలు సన్మానించి, అభినందించారు.

డిజిటల్ అసిస్టెంట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్ లో జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం వారి సేవా కార్యక్రమంలో భాగంగా 38 వ రోజు శనివారం మునిని శివ సహకారంతో ఉచితంగా చల్లటి మజ్జిగను 3000 మందికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగను బాటసారులకు అందజేయటం అభినందనదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అల్లి రవి చంద్, గోసిక శ్రీనివాసరావు, మునిని శివ, తుమ్మా ధనుంజయ, బొట్ల వీరభద్రం, కర్నాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నాక్యాంటీన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో జగ్గయ్యపేట నిర్విరామంగా 334 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్‌లో వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 721 మంది భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్నబాబు, మైనేని రాధాకష్ణ, పద్మనాభుని కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముత్తినేని అశోక్, కుర్రకూటి రాఘవ, కారుపాటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీలో విజయవాడ భక్తుల పల్లకీ సేవ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సాయినాధుని పవిత్ర పుణ్యక్షేత్రం షిర్డీలో శ్రీ సాయినాథ్‌ని పల్లకి సేవను శనివారం విజయవాడ కొత్తపేట ప్రాంతానికి చెందిన శ్రీ సాయి ప్రేమ మండలి వారు అత్యంత వైబోపేతంగా నిర్వహించారు. దాదాపు 300 మంది భక్తులతో సాయి నామ జపం మందిరం ప్రాంగణంలో మారుమ్రోగుతూ షిరిడీ వీధులలో ఘనంగా నిర్వహించారు.

సివిల్ ర్యాంకర్ సంపత్‌కు సత్కారం

ప్రజాశక్తి- నందిగామ : పట్టణంలోని రిటైర్డ్ ఈ.వో మన్న దాస్ కుమారుడైన మన్న సుజిత్ సంపత్ సివిల్ ఎగ్జామ్‌లో 805 ర్యాంకుతో ఐఆర్ఎస్ సాధించినందుకు అభినందనలు తెలుపుతూ ప్రముఖ న్యాయవాది తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు జై భీమ్ శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నందిగామ బిడ్డ సివిల్ ఎగ్జామ్ లో అత్యంతమైన ప్రతిభ ప్రదర్శించడం చాలా సంతోషకరమని, జిల్లాకు , మన రాష్ట్రం మంచి పేరు తీసుకువచ్చారన్నారు. యువతి, యువకులు సుజిత్‌ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

మైనార్టీ నాయకులు బాబావలికి నివాళి

ప్రజాశక్తి -నందిగామ : మండలంలోని కోనయపాలెం గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాబావలి అనారోగ్యంతో మతి చెందారు. స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బాబావాలి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరిముల్లా, మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, టిడిపి నాయకులు గుత్తికొండ రాంబాబు, షేక్ గౌస్, మార్కపుడి వరప్రసాద్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, లాల్ సలాం నివాళులర్పించారు.

కొనసాగుతున్న శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయంలో 27వ రోజు శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి గణితంలో కూడికలు, తీసివేత, హెచ్చవేత, భాగించడం సులభ పద్దతిలో చేయడం ఉపాధ్యాయులు టి. కష్ణ మూర్తి విద్యార్థులకు నేర్పించారు. తదుపరి విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది రమేష్, సత్యవతి పాల్గొన్నారు.

రైలు ప్రమాద ఘటనపై విచారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం ఘటనపై ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందివ్వాలని, అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్, 6 వ వార్డులో సుమారు 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివధి పనులకు శనివారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణాన్ని శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆలోచనలతో అభివద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. గడపగడప ప్రోగ్రాంలో భాగంగా ప్రజలు కోరిన రోడ్డు, పైప్‌లైన్, కల్వర్టు పనులను శంకుస్థాపన చేశామని, వీలైనంత త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మునిసిపల్ కమిషనర్ మల్లేశ్వర రావు, డీ ఈ శివకోటేశ్వరరావు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు సమరశీల పోరాటం

ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్రంలోని కౌలు రైతుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేస్తూ ఈనెలలో 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలను చేపడుతున్నామని ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

కరపత్రాల పంపిణీలో పాల్గొన్న ఎం.హరిబాబు

వెల్లడించారు. ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్న పాదయాత్రలు, 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న జీపు యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామంలో ఎపి కౌలు రైతుసంఘం నాయకులు పర్యటించి కౌలు రైతులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కౌలు రైతు చట్టాన్ని (సిసిఆర్సి) సవరించాలని,కౌలు కార్డు పై భూయజమాని సంతకం తొలగించాలని డిమాండ్‌చేస్తూ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలో కౌలు రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గతంలో రుణార్హత కార్డులు, సాగుధ్రువీకరణ పత్రాలు వచ్చి కొద్ది మోతాదులో కౌలు రైతులకు ఉపయోగపడ్డాయన్నారు. వైసిపి ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు చట్టాలను ఒక్క కలం పోటుతో రద్దు చేసిందని విమర్శించారు. పైగా భూయజమాని సంతకం ఉంటేనే కౌలు కార్డులు (సిసిఆర్సి) ఇస్తామనే నిబంధన చేర్చిందన్నారు. దీనితో భూయజమానులు కౌలు కార్డులు ఇవ్వడానికి, సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. ఫలితంగా కౌలు రైతులు సిసిఆర్ కార్డులు పొందలేకపోతున్నారన్నారు. కార్డు లేకపోతే పంటల రుణాలు, పంటల భీమా, నష్టపరిహారాలు, రైతుభరోసా ఏమీ రావన్నారు, ఈ-క్రాపింగ్ కూడా చేయడంలేదన్నారు. సిసిఆర్ కార్డు రాకపోతే ప్రభుత్వం నుండి కౌలు రైతులకు చిల్లిగవ్వ కూడా రాదన్నారు. గ్రామ సభల ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి కౌలు రైతుకు 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' ప్రకారం ష్యూరిటీ లేకుండా పంట రుణాలు ఇవ్వాలనీ, పంటల భీమా, నష్టపరిహారాలు, పంటను అమ్ముకునే అవకాశం కల్పించాలనీ, పెరిగిన ధరల రీత్యా కౌలు రైతులకు రైతుభరోసాను రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల తోట్లవల్లూరులో సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభమవుతుందని అక్కడి నుంచి 11న వల్లూరుపాలెం నుండి ప్రకాశం బ్యారేజీ మీదుగా 12న మంగళగిరిలోని సీపీఎల్ఏ కార్యాలయం వరకూ యాత్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలురైతుసంఘం మండల నాయకులు లెనిన్, నాగేశ్వరావు, పెద్దబ్బాయి, యేసు, కోట శేషగిరిరావు, తమ్మల వెంకటేశ్వరరావు, తూమాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు చట్టాన్ని సవరించాల్సిందే

కలెక్టరేట్ (కృష్ణా) :కౌలు రైతు చట్టాన్ని (సిసిఆర్సి) సవరించాలని, కౌలుకార్డుపై భూయజమాని సంతకం తొలగించాలని డిమాండ్‌చేస్తూ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలో కౌలు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాల కౌలురైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు లేకపోతే పంటల రుణాలు, పంటల భీమా, నష్ట పరిహారాలు, రైతు భరోసా ఏమీ రావటం లేదన్నారు. కౌలు వ్యవసాయం భారమైనా వేరే

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వృత్తుల్లోకి వెళ్లలేక పాడిగేదెలకు, పశువులకు కాస్త గడ్డి అయినా దొరుకుతుందనే ఆశతో కౌలు వ్యవసాయంలోనే ఉండి పోయారన్నారు. వ్యవసాయ అప్పులు పెరగడం, ప్రభుత్వాల నుండి భరోసా లభించక కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం కౌలురైతుసంఘం పాదయాత్ర, జీపు యాత్రల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి నాగేశ్వరరావు, కె.వి పి ఎస్,జిల్లా కార్యదర్శి,సి హెచ్,రాజేష్,సి ఐ టి యు పట్టణ కార్యదర్శి సి హెచ్ జయరావు పాల్గొన్నారు.

నూతనంగా కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ కోర్సులు

గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అట్లూరి పద్మావతి

ప్రజాశక్తి-గన్నవరం

స్థానిక దావాజీగూడెం రోడ్డులోని జాతీయ గుర్తింపు పొందిన గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొత్తగా కంప్యూటర్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు ప్రభుత్వ అనుమతి లభించినట్లు ప్రిన్సిపాల్ అట్లూరి పద్మావతి తెలిపారు.

ఈ కోర్సులు ఈ విద్యా సంవత్సరం 2023 నుంచి అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కళాశాలలో ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయన్నారు. పై రెండు కోర్సులకు 60 సీట్ల సామర్థ్యంతో అనుమతి లభించినట్లు తెలిపారు. తమ కళాశాలలో అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం, సువిశాల క్రీడా మైదానం, నిష్ణాతులైన సీనియర్ అధ్యాపకులు, అధునాతన లైబ్రరీ ఉన్నాయన్నారు. ఈ సంవత్సరం జరిగిన ప్రాంగణ నియామకాలలో మొత్తం 35 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. గన్నవరం గ్రామీణ పరిసర ప్రాంత విద్యార్థులంతా కొత్తగా వచ్చిన కోర్సులను పాలిసెట్ కౌన్సిలింగ్‌లో కోరుకోవచ్చని చెప్పాలనుకుంటున్నామని అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోడూరు ఏఓగా ఎం.శ్రీధర్

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలానికి వ్యవసాయ శాఖ అధికారిగా ఎం.శ్రీధర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. వీరు గతంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని నందివాడలో వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేశారు. రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ సక్రమంగా తన విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రావెళ్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా రావెళ్ల వరుణ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఒక ప్రకటనలో రావెళ్ల వరుణకుమార్ తెలిపారు. మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా చేస్తున్న తనను పదేళ్ల ఐల క్రితం ఉమ్మడి కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులుగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా, జిల్లా ఫ్యాప్టో చైర్మన్‌గా పనిచేసినట్లు ఆయన తెలిపారు. ఇటీవల గుంటూరులోని నవీన్ విద్యాసంస్థలలో జరిగిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఆ సంఘం అధ్యక్షుడు కే. నరహరి కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెనమకూరు అభివృద్ధిలో గంటా శ్రీహర్ష పాత్ర అభినందనీయం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

తోట్లవల్లూరు మండలంలోని పెనమకూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులకు కెఎంవి ప్రాజెక్ట్స్ డైరెక్టర్ గంటా శ్రీహర్ష పూనుకోవడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడుతున్నారు. తన అమ్మమ్మ పుట్టిన స్వగ్రామాన్ని అభివృద్ధి చేయడానికి శ్రీహర్ష పూనుకోవడం, ఆక్రమంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ఉన్నత గ్రామంగా పెనమకూరును తీర్చిదిద్దటంలోతన పాత్ర ఉన్నతమైనదని గ్రామస్తులు అంటున్నారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన సొంత ఖర్చులు రూ.50 లక్షలతో ఆటస్థలం అభివృద్ధి, విద్యార్థుల మానసిక, దేహ ధారుడ్యానికి దోహదపడే వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారు. గంగానమ్మ గుడి నిర్మాణానికి రూ.2 లక్షలు, సాయిబాబా గుడి నిర్మాణానికి రూ.10 లక్షలు, హిందూ శ్మశాన వాటిక స్వర్గపురి నిర్మాణానికి రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేయటం పట్ల పలువురు గంట శ్రీహర్షను అభినందిస్తున్నారు. గ్రామస్తుల కోరిక మేరకు కోడె కొండయ్య సతీమణి చంద్రమ్మ జ్ఞాపకార్థం కూడా వెంకటేశ్వరరావు సతీమణి అరుణకుమారి మేనల్లుడు కేఎంవి ప్రాజెక్టు డైరెక్టర్ గంటా శ్రీహర్ష భార్య శాంతిల సౌజన్యంతో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న స్వర్గపురి పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేలుజాతి పశుసంపద వృద్ధికి చర్యలు

కృష్ణాజిల్లా పశుగణాభివృద్ధిశాఖ అధికారి శ్రీనివాసన్

ప్రజాశక్తి-పమిడిముక్కల

కృత్రిమ గర్భధారణ పద్ధతుల ద్వారా పశుసంపద వృద్ధి చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని జిల్లా పశు సంవర్ధక అభివృద్ధి శాఖాధికారి శ్రీనివాసన్ వెల్లడించారు. జాతీయ కృత్రిమ గర్భధారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం పశువైద్యశాలలో శనివారంనాడు లేగ దూడల ప్రదర్శన జరిగింది. మేలు జాతి ఆవులు, గేదెలు, దూడలను రైతులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులు పశు సంపదను వృద్ధి చేసుకోవాలని కోరారు. పశుపోషణ, గడ్డిని అందజేయటానికి ప్రభుత్వం పలు రాయితీ పథకాలను అందులో ఉంచిందన్నారు. కపిలేశ్వరపురం, హనుమంతపురం గ్రామాలకు చెందిన ఎక్కువమంది రైతులు లేగదూడలను ప్రదర్శనలో ఉంచారు. వేసవికాలంలో పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. పశుసంవర్ధక శాఖ జెడి రమణయ్య, కృష్ణాపురం పశువైద్యాధికారి ఈశ్వర్, పమిడిముక్కల పశువైద్యాధికారి రామ్ నరేష్, కపిలేశ్వరపురం వైద్యాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక పశువైద్యాధికారి వెంకటేష్‌ను రైతులు ఘనంగా సత్కరించారు. లేగదూడల పోటీల్లో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన మొదటి బహుమతి వీరంకి రాజేష్; రెండో బహుమతి మారెళ్ల గురుప్రసాద్, మూడో బహుమతి మూల్పూరి గోవింద్, హనుమంతపురానికి మండవ రాఘవేంద్రరావు లేగదూడకు నాల్గో బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. కెబిఎన్ కళాశాలలో 301 మంది అభ్యర్థులకు 254 మంది, పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో 1,006 మంది అభ్యర్థులకు 727 మంది హాజరయ్యారని తెలిపారు. ముగ్గురు జిల్లాస్థాయి అధికారులను లైజన్ ఆఫీసర్లుగా, ఇద్దరు ఛీఫ్ సూపరింటెండెంట్లను పరీక్షల పర్యవేక్షణకు నియమించడం జరిగిందని చెప్పారు.

షాక్‌కు గురయ్యాం...

మచిలీపట్నంలోని కంట్రోల్ విభాగం టోల్ ఫ్రి నెంబరు 08672 252572, 78934 29231లకు ప్రజలు ఎవరైనా సరే సంప్రదించొచ్చునని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు తెలిపారు. ఈ కంట్రోల్ విభాగం నిరంతరం పనిచేస్తుందని ఈ నెంబర్లు 24 గంటలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. బాధిత కుటుంబాలకు చెందిన వారు ప్రయాణికులను గుర్తించేందుకు, వారి వివరాలను తెలియజేసేందుకు ఫోటోలు, ఇతర వివరాలతో గ్రామ, వార్డు సచివాలయాల్లో కానీ తహశీల్దార్ కార్యాలయాల్లో కానీ వెంటనే సంప్రదించాలని కోరారు. కోరమండల్ రైలు నుంచి సుమారు 39 మంది ప్రయాణికులు విజయవాడలో దిగాల్సి ఉంది. వీరిలో 23 మంది వరకు వారి వివరాలు తెలుసుకొని కాంటాక్ట్ చేశారు. వీరంతా సురక్షితంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో దాదాపు ముగ్గురు ప్రయాణికులు విజయవాడలో దిగాల్సి ఉందని, వీరి ఫోన్ నంబర్ల కోసం ప్రయత్నిస్తున్నట్లు ధికారులు తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కూడా ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. హెల్ప్‌లైన్ నంబరు 0866 2576924ను కూడా రైల్వే అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ఒడిశా ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకోవడంతో విజయవాడ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరి కొన్ని రైళ్లను దారి మళ్లించారు. మొత్తం 21 రైళ్లను సౌత్ సెంట్రల్ రైల్వే రద్దు చేసింది. 11 రైళ్లను దారి మళ్లించింది. వీటి వివరాల నిమిత్తం హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు. హౌరా-సికింద్రాబాద్, షాలిమార్-హైదరాబాద్, హౌరా-తిరుపతి, విజయవాడ-రాజమండ్రి, రాజమండ్రి-విజయవాడ, రాజమండ్రి-విశాఖపట్నం, విశాఖపట్నం- రాజమండ్రి, కాకినాడ పోర్టు-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ పోర్టు, విజయవాడ-కాకినాడ పోర్టు, గుంటూరు-విశాఖపట్నం, విశాఖపట్నం-విజయవాడ, విజయవాడ-విశాఖపట్నం తదితర రైళ్లను 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రద్దు చేశారు. ఇక విశాఖపట్నం-గుంటూరు, దన్‌బాద్-అలెప్పీ, టాటానగర్-బెంగుళూరు, హటియా-బెంగుళూరు మధ్య నడిచే రైళ్లను దారి మళ్లించిన వాటిల్లో ఉన్నాయి.

రైలు ప్రమాద మృతులకు నివాళులర్పిస్తూ అవనిగడ్డలో కొవ్వొత్తుల ప్రదర్శన

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
- బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
- శ్రీ కృష్ణ నిలయం, విజయబ్యాంక్ పైన, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26.06.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 611.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

Cell : 8008812798

మహారాజశ్రీ VII వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, విజయవాడ

I.A. 908/22, I.A. 85/2022 in OS 53/2016.

బి.కె.వి. రమణి ... పిటీషనరు/వాది

మరియు

బంకా జయలక్ష్మి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

(R2) బంకా వెంకటరమణ, తండ్రి (లేటు) కామేశ్వరరావు, డోర్ నెం. 6-18-1, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ-1.

(R5) బంకా శశికళ, భర్త :(లేటు) విశ్వేశ్వరరావు, డోర్ నెం. 6-18-1, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ-1.

(R7) బంకా అయ్యప్ప, తండ్రి : (లేటు) విశ్వేశ్వరరావు, డోర్ నెం. 6-18-1, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ-1.

(R8) బంకా సూర్య తండ్రి :(లేటు) విశ్వేశ్వరరావు, డోర్ నెం. 6-18-1, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ-1.

(R26) షేక్ జావీదు అహమ్మద్ షరీఫ్, తండ్రి: సిలార్ షరీమ్, ప్లాట్ నెం. సి-11, లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్స్, భవానీపురం, విజయవాడ.

(R27) ఎస్.నారాయణరెడ్డి, తండ్రి : శ్రీరామిరెడ్డి డోర్ నెం. 2-21, బుల్ల సముద్రం, అనంతపురంజిల్లా.

(R28) దర్శి శ్రీనివాసరావు, తండ్రి: సాంబయ్య, డోర్ నెం.77-151-7, సుందరయ్యనగర్, పైపులరోడ్డు, విజయవాడ.

(R29) పెనుమత్స ప్రభాకరరాజు, తండ్రి : వెంకట సుబ్బరాజు, డోర్ నెం. 23-32-14, పోతురాజువీధి, సత్యనారాయణపురం, విజయవాడ.

(R31) గుంటుపల్లి వెంకటనారాయణ, తండ్రి : అంకమ్మరావు, డోర్ నెం.25-7-34, సిరిపురం వారి వీధి, గాంధీనగర్, విజయవాడ.

పై పిటీషన్స్‌లో మీరు రెస్పాండెంటు నెం. 2, 5, 7, 8, 26, 27, 28, 29, 31 గా వున్నారు. మీరు పిటీషనరు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ది.14-6-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు తమ ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనని ఉత్తర్వులు జారీ చేసినారు. అట్లు కాని యెడల మీపై పరోక్షంగా తీర్మానించబడును.

తేది: 31-5-2023

ఇట్లు
పి.శేషమోహన్,
పిటీషనరు తరపు అడ్వకేటు,
విజయవాడ.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో

ఐ.పి.నెం.99/2022

బిట్వీన్

యలమంచిలి వరలక్ష్మి ...Petitioner

Vs.

1.పోతులూరి నాగేశ్వర రావు
2.పోతులూరి శ్రీనివాస రావు ...Respondents

1.పోతులూరి నాగేశ్వర రావు, తండ్రి(లేటు) చంద్రయ్య, డోర్ నెం.7-4/5, పోరంకి గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా. (R1)

పై నెంబరు ఐ.పి లో మీరు అనగా respondent నెం.1 నోటీసు నిమిత్తము శ్రీ కోర్ట్ వారు ది.27-06-2023వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. కావున మీరు అనగా respondent 1 No.1 స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది గారు గాని శ్రీ కోర్ట్ వారి ఎదుట 27-06-2023వ తేదీన ఉదయము 10-30 ని.లకు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యడల శ్రీ కోర్ట్ వారికి తెలియ పరచ వలేను. కావున మీరు ఈ పత్రిక ప్రకటన ద్వారా ఐ.పి విషయమును తెలియ పరచుచున్నాము. మీరు గాని మీ తరపున న్యాయవాది గారు గాని ది.27-06-2023న శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరు కానీ పక్షంలో శ్రీ కోర్ట్ వారు సదరు ఐ.పి ని మీకు పరోక్షముగా తీర్మానించ గలరని తెలియ పరచుచున్నాము.

Note:శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
R.శరత్ చంద్ర,
Advocate,
Vijayawada.
Cell:9440139317

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో

ఐ.పి.నెం.100/2022

బిట్వీన్

యలమంచిలి వరలక్ష్మి ...Petitioner

Vs.

1.పోతులూరి నాగేశ్వర రావు
2.పోతులూరి శ్రీనివాస రావు ...Respondents

1.పోతులూరి నాగేశ్వర రావు, తండ్రి(లేటు) చంద్రయ్య, డోర్ నెం.7-4/5, పోరంకి గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా. (R1)

పై నెంబరు ఐ.పి లో మీరు అనగా respondent నెం.1 నోటీసు నిమిత్తము శ్రీ కోర్ట్ వారు ది.27-06-2023వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. కావున మీరు అనగా respondent 1 No.1 స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది గారు గాని శ్రీ కోర్ట్ వారి ఎదుట 27-06-2023వ తేదీన ఉదయము 10-30 ని.లకు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యడల శ్రీ కోర్ట్ వారికి తెలియ పరచ వలేను. కావున మీరు ఈ పత్రిక ప్రకటన ద్వారా ఐ.పి విషయమును తెలియ పరచుచున్నాము. మీరు గాని మీ తరపున న్యాయవాది గారు గాని ది.27-06-2023న శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరు కానీ పక్షంలో శ్రీ కోర్ట్ వారు సదరు ఐ.పి ని మీకు పరోక్షముగా తీర్మానించ గలరని తెలియ పరచుచున్నాము.

Note:శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
యమ్.బసవ రెడ్డి,
Advocate,
Vijayawada.
Cell:9440152434.

In The Court Of The II Senior Civil Judge At Vijayawada

I.P.No.65/2022

Between:
Vajra Trading Company
Rep by its Pro Radika Nalam, Vijayawada ...Petitioner

And

Crown Dates & 2 others ...Respondents(R1 to R2)

R1 Crown Date
Rep by its Pro.G.Kishore Kumar
S/o Cadapa Gujjula Ramulu, D.No.1-1035, First Floor, Harshitha Nagar, Kandrika Katta Road, Pathipadu Village.

పై తెలిపిన I.P ను రెస్పాండెంటు మరియు 2 others పై పిటిషనర్, పిటిషన్ దాఖాలు చేసికొనియున్నారు. సదరు I.Pలో 1st రెస్పాండెంటు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తిసుకోని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయగా ది.16-06-2023వ తేదిన ఉ.10-30 లకు 1st రెస్పాండెంటు స్వయంగా గాని అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.

విజయవాడ,
02-06-2023.

ఇట్లు
దరిశి గురు ప్రసాద్,
దరిశి అనిత,
అడ్వకేట్స్,
విజయవాడ,
సెల్.నెం.9848111379

IN THE COURT OF CHIEF JUDGE CUM - MACT, CITY CIVIL COURTS, AT: CHATTA BAZAR, HYDERABAD

MVOP.No: **2369** OF **2019**

Between:
Chalapathi.G., ...Petitioner/s

AND

Eswara Kumar.K., & Anothers ...Respondent/s

To,
Eswara Kumar.K., S/o. Satyanarayana, Age: Major, Occ: Business, R/o. 5-42, Dondapadu, Janardhanapuram, Gudivada, Krishna, Andhra Pradesh-521301.

Take this Notice that the Petitioner herein has filed the above M.V.O.P. against you and another respodent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on 12-06-2023 by 10.30 a.m., the matter will be decided in your absence.

(By Order of the Court)

PUTTA THIRUPATHI REDDY
(AP/52/1996)
MA (Eco), LLM (Con),
Advocate,
Flat No.1, Ravi Residency Apartment, H.No. 13-4-48/F/1, Opp: Central Bank of India, Left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukhnagar, Hyderabad (Town & Dist), Telangana (State), PIN-500060.
Phone: 9440687160
Mail id: putta.thirupathireddy@gmail.com

In The Court of The Honourable I Additional Senior Civil Judge at Vijayawada

E.A.No.8/2021 in E.P.No.293/2019 in O.S.No.501/2019

Between:
Kayala Siva Nageswara Rao ...D.Hr.

and

Kovelamudi Radhakrishna(Died)
1.Kovelamudi Ramadevi
2.Neelima ...J.Drs.

1.**Respondent No.1**
Kovelamudi Ramadevi,
W/o Late.Radhakrishna, R/o 51-3-8, Beside Old Panchayathi Office, Gundala, Vijayawada-520004.

2.**Respondent No.2**
Neelima, W/o. Garimella Saivamsi Krishna
D/o Late.Kovelamudi Radhakrishna, D.No.51-3-8, Beside Old Panchayathi Office, Gundala, Vijayawada-520004.

పై నెంబరు పిటీషన్‌లో మీరు రెస్పాండెంట్లు మరియు యల్.ఆర్స్ ఆఫ & ది డిసీజ్డ్ జె.డి.ఆర్ అయినందున మీకు పై పిటీషన్ నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషన & సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది.27-06-2023వ తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరాలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు. ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వులననుసరించి)

వాయిదా ది.27-06-2023

టి.వి.రమణా రావు,
వి.పద్మజకుమారి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, విజయవాడ

In The Court of The IInd Addl Senior Civil Judge at Vijayawada

I.P 42/2021

Between:-
D.Satya Narayana ...Petitioner

And

1)Vanapala Sankara Rao S/o Peddi Rajulu R/o.D.No.24-29-219/1/18, Mohan Gandhi Street, 6th line, Gulabi thota, Durga Puram Vijayawada.
2)Vanapala Kanaka Durga, W/o Sankara Rao, D.No.24-29-219/1/18, Mohan Gandhi Street, 6th line, Gulabi thota, Durga Puram Vijayawada. ...Respondents 1&2

పై నెంబరు దావాలో యిందలి Respondents 1&2 లు అయిన మీకు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కావాలనే కాలాయాపన చేయుచున్నారు. యిట్టి స్థితిలో పై తెలిపిన దావా i.e IP 42/2021 దావా ది.27-06-2023వ తేదినకు వాయిదా అయి వున్నది. కావున మీరు ప్రత్యక్షముగా గాని లేక అడ్వకేట్ గారి ద్వారా కాని పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గంటలకు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షముగ తీర్మానం చేయబడును.

వాయిదా తేది:27-06-2023

విజయవాడ,
తేది.29-05-2023

ఇట్లు
పై కోర్టు వారి అనుమతితో
CH.Subba Rao,
Advocate,
Ajit Singh Nagar,
Vijayawada.

పేరు మార్పు

నాపేరు లిచి కుమారి జైన్, D/o రాజేష్‌కుమార్ జైన్, నివాసం : డోర్ నెం. 21-116/3, జైన్ కాలని, గొల్లపూడి, విజయవాడ. పాస్‌పోర్టు ప్రకారం నా పేరు లిచికుమారి జైన్, 10వ తరగతి సర్టిఫికెట్ ప్రకారం లిచిజైన్. పైన తెలిపిన పాతపేరు లిచిజైన్, కొత్తపేరు లిచికుమారిజైన్ రెండు పేర్లు నాకు సంబంధించినవిగా తెలియజేస్తున్నాను. ఈ ప్రకటన పాస్‌పోర్టు కొరకు వేయటం జరిగినది.

మహారాజశ్రీ II వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, విజయవాడ

E.A.52/23 in E.A.208/16 in E.P.60/11 in O.S.No.43/2000.

1.పప్పుల వెంకటేశ్వర రెడ్డి, తండ్రి.వెంకట రెడ్డి, R/o. డోర్.నెం.2-105/A, నెహ్రు కాలని, చివరి లైన్, మదీనా ఇండస్ట్రీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
2.పప్పుల హర్షదీప్ రెడ్డి, తండ్రి.వెంకటేశ్వర రెడ్డి, R/o.డోర్.నెం.2-105/A, నెహ్రు కాలని, చివరి లైన్, మదీనా ఇండస్ట్రీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ...పిటీషనర్లు

మరియు

తల్లపనేని వెంకటేశ్వర రావు మరియు 19 ఇతరులు ...రెస్పాండెంట్లు

(R8) యండిడ వీరవెంకట సత్యన్నారాయణ S/o సుబ్బారావు, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R9) పడాల దుర్గారావు S/o పాపారావు, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R10)ఆలమూరి నారాయణ రావు S/o రామారావు, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R11) సుంకర సత్యన్నారాయణ చౌదరి S/o లక్ష్మయ్య, వ్యాపారం, విజయవాడ.

(R12) పగిడిపల్లి నాగయ్య, S/o రత్నం, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R13)షేక్ మహబూబ్, S/o దాదాసాహెబ్, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R14)షేక్ చిన్న హుస్సేన్, S/o నన్నే సాహెబ్, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R15)షేక్ బాబావలి, S/o అమీర్, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R16) కొత్తమాసు పూర్ణచంద్రరావు, S/o సూర్యనారాయణ, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R17)దేవిశెట్టి శ్రీరాములు S/o సూరన్న, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R18)వెలగా రామానాయుడు, S/o అప్పలనాయుడు, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R19)ఇసుపకుర్తి సత్యన్నారాయణ, S/o అప్పలస్వామి, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

(R20)షేక్ మస్తాన్ వలి, S/o షేక్ దాదావలి, ఫ్రూట్ వెండార్, విజయవాడ.

8వ ప్రతివాది నుండి 20వ ప్రతివాదులకు జనలర్ పవర్ ఆఫ్ అటార్ని ఏజెంటు ముదియాల రామానుజయల రెడ్డి, S/o. వెంకట రెడ్డి, R/o.కేదారేశ్వరపేట, విజయవాడ, (orders in E.A.No.36/2004 dt.1-3-2014)

పై పిటీషనులో మీరు 8 నుండి 20వ ప్రతివాదులుగా వున్నారు. మీ యొక్క జనరల్ పవర్ ఆఫ్ అటార్ని ఏజెంటు అయిన ముదియాల రామానుజయల రెడ్డియున్నూ, మీరున్నూ, పిటీషనరు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు 15-06-2023వ తేదీన ఉదయం 10-30 గం॥లకు తమ ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోమని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అట్లు కాని యెడల మీపై పరోక్షంగా తీర్మానించెదరు.

విజయవాడ,
02-06-2023.

ఇట్లు
పి.శేషమోహన్,
బి.కె.వి.రమణి,
పిటీషనరు తరపు న్యాయవాదులు.

రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తుల నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

శుక్రవారం రాత్రి బాలాసోర్ ప్రాంతంలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణికులకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు శనివారం సాయంత్రం టిడిపి నాయకులు అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. రైలు ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారందరికీ నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే రాఘవ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, యలవర్తి చిన్న, అవనిగడ్డ ప్రకాశం, బర్మా శ్రీనివాసరావు, కంచర్ల ఆనంద్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు

హ్యాండ్‌మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి: ఉయ్యురు

ఉయ్యూరు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరం నందు విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా హ్యాండ్ మైక్ సెట్ ను ఈరోజు గ్రంథాలయ అధికారిని శ్రీమతి బి రమణ కి బహూకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పినమాల నాగ కుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుండి గ్రంధాలయం వచ్చి చదువుకోవాల్సిందిగా అటువంటి వారు ఎంతోమంది ఉన్నతమైన స్థితికి వెళ్లారని తెలియపరిచారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్ పైన అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు మహంకాళి పవన్ పణి కుమార్ సాకే రాజేష్ గ్రంథాలయ సిబ్బంది కే స్రవంతి అర్. సోనీ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం జరిగిన విజ్ఞాన శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పాటలు నేర్పించారు ఈ సందర్భంగా పాలక సభ్యులుపి రవి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞానానికి భాండాగారాలన్నారు. పోటీ పరీక్షలకు సైతం అవసరమైన మెటీరియల్ గ్రంథాలలో నేడు లభిస్తుందన్నారు. వేసవి శిబిరాలను విద్యార్థి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలను గ్రంధాలయ శాఖ అధికారి కందుల గణేష్ కుమార్ పర్యటించారు.

ఆర్‌కె సేవలు అభినందనీయం

గుడివాడ : జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) గుడివాడలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని పలువురు అభినందించారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జనసేన నాయకుడు ఆర్‌కె అధ్వర్యంలో డొక్కా సీతమ్మ చలివేంద్రంలో మజ్జిగ పంపిణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ , నూనె అయ్యప్ప, గంటా అంజి, చరణ్, నాగసాయి, పట్టణ ప్రముఖులు, పాల్గొన్నారు.

నాగూర్ భాషకు వైద్య సహాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

ఉంగుటూరు మండలం పెద్దవుటపల్లి గ్రామానికి చెందిన యువకుడు నౌషద్ (నాగూర్ బాషా)కు ఆరోగ్యశ్రీ నుంచి లక్ష రూపాయల విలువైన వైద్యం చేయించి అతని ప్రాణాలు కాపాడారు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ. తన సొంత నిధులు రూ.15 వేలు అందించారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన రోగిని వంశీ యువసేన, వైస్సార్‌సిపి నాయకులు మాదు వేణు, పామర్తి సుధాకర్, పడమట గౌతమ్ (బాబి), పామర్తి రాజేష్ లు కలిసి శనివారం పరామర్శించారు.

వైఎస్‌ఆర్ భీమా నమోదు పర్యవేక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

కుటుంబలో సంపాదించే వ్యక్తి మరణించిన లేదా వికలాంగులుగా మారిన ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం వై.ఎస్.ఆర్ భీమా పథకాన్ని ప్రారభించిందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. భీమా సర్వే 100 శాతం సాధించేందుకు క్షేత్రస్థాయిలో నాగవరప్పాడు, ఉంగుటూరు గ్రామంలో పర్యటించారు. ఈ పథకంలో దారిద్ర్య రేఖకు దిగువున్న 18-70 ఏళ్ళ లోపు వయసున్న వాళ్ళు ఈ పథకానిన ఉపయోగించుకోవడానికి అర్హులని పేర్కొన్నారు.

పరిశీలిస్తున్న కలెక్టర్ రాజబాబు, కొడాలి నాని

సిఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - గుడివాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి గుడివాడ పర్యటన ఏర్పాట్లు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావుతో కలిసి గుడివాడ పట్టణంలోని మల్లాయపాలెంలో నిర్మించిన టిడ్కో గృహాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గుడివాడలోని టిడ్కో గృహాలను త్వరలో ప్రారంభించినున్న నేపథ్యంలో తొలుత కలెక్టర్ గుడివాడ కాలువ కల్వర్టు విస్తరణ పనులు పరిశీలించారు. త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బహిరంగ సభ ఏర్పాటు ప్రదేశంలో పొక్లెయిన్‌తో జరుగుతున్న మట్టి పనులను పరిశీలించారు. ఆదివారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. టిడ్కో గృహాల పరిసర ప్రాంతాలను, జగనన్న లేఅవుట్ గృహాలను పరిశీలించి అక్కడి ఖాళీ ప్రదేశాన్ని గమనించి హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ఎంపిక చేశారు. ఆ ప్రాంతంలో వెంటనే హెలిప్యాడ్ నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వైఎస్ఆర్ శిలా విగ్రహాన్ని పరిశీలించి ఏర్పాటు ప్రదేశంపై కాసేపు చర్చించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి భారికేడ్లతో పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో టిడ్కో పిఓ చిన్నోడు, ఆర్డిఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ డి ఈ ప్రవీణ్, తహశీల్దార్ ఆంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. రూరల్ మండలం పరిధిలోని మల్లయ్యపాలెంలోని టిడ్కో గృహలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వివిధ శాఖల అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోర్జి సూర్యనారాయణ, వైసీపి పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు ఎం.వి నారాయణరెడ్డి, అధికారులు నిరీక్షణరావు, రామోజీ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరుకూరి శ్రీనివాస్ కుమార్తెను పరామర్శిస్తున్న డాక్టర్ వంశీ

రోగులకు అండగా ఉంటా : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలో రోగులకు వైద్యం చేయించడం ద్వారా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే వంశీ తెలిపారు. శనివారంబాపులపాడు మండలం మడిచెర్ల గ్రామానికి చెందిన చెరుకూరి శ్రీనివాస్ కుమార్తె అనారోగ్యంతో కామినేని హస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరామర్శించారు. హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించి బాలికను ఆరోగ్యంగా ఇంటికి పంపాలని కోరారు.

కొడాలి నాని డ్రామాలు మానుకోవాలి : రావి

ప్రజాశక్తి-గుడివాడ

ఎన్నికలు దగ్గర పడడంతో ప్రజలను మోసం చేయడాకి గుడివాడ మోసగాడు కొడాలి నాని డ్రామా షోలు ప్రారంభించాడని, తాము కట్టిన టిడ్కో ఇళ్లకు పంపిణీ చేస్తామంటున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి

కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి హయాంలో టిడ్కో ఇళ్లు 80 శాతం పూర్తిచేసి క్రేంద ప్రభుత్వం గైడ్‌లైన్ ప్రకారం మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అప్పటి మున్సిపల్, రెవెన్యూ అధికారులు 8.913 మందికి లాటరీ ప్రకారం కేటాయించారన్నారు. నేడు అందులో 1600 మందిని అనర్హులుగా చేసి మిగిలిన వారికి ఇస్తామని చెప్పటం, వాటిని రూ.4లక్షలకు అమ్మకాలు చేయడానికి నాని బినామీలు సిద్ధంగా ఉంటే దానికి అధికారులు కూడా అమ్ముడు పోయేందుకు సిద్ధంగా ఉండడం దారుణమన్నారు. ఎన్నికలు దగ్గర పడే సమయానికి రూ800కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మాజీ కౌన్సిలర్లు శొంఠి రామకృష్ణ, పొట్లూరి వెంకటకృష్ణారావు, నాయకులు మజ్జాడ నాగరాజు, జబీన్, రెడ్డి షణ్ముకం, దారపురెడ్డి శేషు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు బదిలీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా రిజిస్టార్ టి.ఉపేంద్రరావు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లా రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపేంద్రరావును ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ మే 31వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీపై వెళ్తున్న

ఆయన్ను శనివారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, మచిలీపట్నం, చల్లపల్లి, మొవ్వ, పెడన, గుడివాడ, కౌతవరం, పామర్రు, కంకిపాడు, ఉయ్యూరు, కానుమోలు, బంటుమిల్లి, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెందిన సబ్ రిజిస్ట్రార్లు, ఆయా కార్యాలయాల సిబ్బంది, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా డిఆర్‌గా పివివి దుర్గా ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఫైటింగ్ షూటింగ్‌లో యువహీరో లోకేష్

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్రముఖ కూచిపూడి నృత్యకారుడు, చల్లపల్లికి చెందిన యువ హీరో దాసరి లోకేష్ నటిస్తున్న నూతన చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శ్రీ మైత్రి క్రియేషన్స్ అండ్ ఫ్రెండ్స్ టీమ్ నిర్మిస్తున్న ఈ తాజా చిత్రం ప్రస్తుతం ఫైట్ సీన్లు హైదరాబాదులో షూటింగ్ చేస్తున్నారు. యాక్షన్ సీన్లలో లోకేష్ అద్భుతమైన నటనతో నటిస్తుండగా షూటింగ్ త్వరలో పూర్తి చేసుకుని సినిమా త్వరలో విడుదలకు చిత్ర యూనిట్ సిద్ధం చేస్తున్నారు. ఈ చిత్ర హీరో దాసరి లోకేష్ వెండితెరకు తొలి పరిచయం. లోకేష్ స్థానిక హీరో షోరూం అధినేత శ్రీనివాస్ రావు కుమారుడు.

కళ్యాణ మండపాలకు రూ.2 కోట్లు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2 కోట్ల మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మంజూరు చేశారని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చటానికి, ప్రజలకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాళ్లు దోహదపడతాయని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో ప్రజలు ఒకచోట చేరి సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు విద్యా కార్యక్రమాలు ఉచితంగా జరుపుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పని చేయడానికి విశేష కృషి చేస్తామన్నారు. ప్రజా సేవ పట్ల నిబద్ధత, జీవితాలను మెరుగుపర్చటానికి అంకితభావంతో సేవలు అందిస్తున్న బాలశౌరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

5000 మందికి అన్నదానం

ప్రజాశక్తి-ఘంటసాల

మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామపంచాయతీ శివారు శీలంవారిపాలెం గ్రామంలో కోదండ రామస్వామి ఆలయ దివ్య, విగ్రహ, యంత్ర, శిఖర, ధ్వజ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ ర్యాలి కష్ణప్రసాద్, ర్యాలి శివరామశర్మ ఆధ్వర్యంలో పలువురు అర్చకులు పూజలు నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ దంపతులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, సీఐ బి.బి.రవికుమార్ పూజలు చేశారు. ఘంటసాల ఎస్ఐ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. 5 వేల మందికి అన్నదానం జరిగింది.

నిత్యజీవితంలో యోగా భాగం కావాలి

సబ్ కలెక్టర్ ఆదితి సింగ్

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: సమాజంలో నిరంతరం పెరుగుతున్న ఒత్తిళ్లు అధిగమించి ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి యోగాసనాలు ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపకరిస్తాయని విజయవాడ సబ్ కలెక్టర్ ఆదితి సింగ్ అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని యోగా కేంద్రంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత యోగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచి యోగ సాధన చేయడం వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తి, గ్రహణశక్తి, ఆలోచనశక్తి పెరుగుతాయన్నారు. పరీక్షలను ఎదుర్కొనే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు యోగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే తాను యోగా తరగతులకు హాజరై యోగాశనాలు నేర్చుకుని నేటి వరకు అనుసరిస్తూనే ఉన్నానన్నారు. యోగ సాధన ద్వారా శరీరంలోని అవయవాలన్నీ చైతన్యవంతంగా తయారవుతాయన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి నాగేశ్వరరావు మాట్లాడుతూ యోగా గురువు అంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వందలాది మందికి ఉచిత యోగా శిక్షణను అందింస్తున్నామన్నారు. ఈ నెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పటమటలోని ఇండోర్ స్టేడియంలో 400 మంది యోగ సాధకులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు రూపకల్పన చేశామని చెప్పారు. అనంతరం ఉచిత యోగా శిక్షణ పొందిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎండి ఇక్బాల్, ఉపాధ్యక్షులు చుక్కపల్లి అరుణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి లావణ్య కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.ఎల్లారావు, ఎండి సిరాజ్, వల్లభనేని ప్రసాద్, వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం కొండపల్లి ఖిల్లాపైన ఘాట్ రోడ్డు, అటవీ ప్రాంతంలో వ్యర్ధ పదార్ధాలను తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు విద్యాసాగర్, కార్యదర్శి ఎండి ఇక్బాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ పివి చలపతిరావు (ఐపిఎస్), ఆంధ్రప్రదేశ్ పర్యావరణ ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్ శరవనన్ (ఐఎఫ్ఎస్), ఫారెస్ట్ అధికారులు, పర్యావరణ వేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఇందులో పర్యావరణపై అవగాహన, పర్యావరణ ప్రతిజ్ఞ చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, ట్రెక్కింగ్ క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యోగులు తమ కుటుంబసభ్యులతో ఉదయం ఏడు గంటలకల్లా హాజరుకావాలని తెలిపారు.

రెండో రోజుకు నాగరాజన్ దీక్ష

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజలందరికీ సమాన న్యాయం జరగని నేటి పరిస్థితుల్లో నిజమైన ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని గాంధీ నాగరాజన్ అన్నారు. ఊర్మిళనగర్‌లోని గాంధిదేశం ట్రస్ట్ కార్యాలయం వద్ద ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన పేరుతో పేద, నిరుపేద ప్రజలను దోచుకోవడమేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. పోలీసులు బదిలీలకు భయపడకుండా ప్రమోషన్లకు ఆశపడకుండా విధులు నిర్వహించాలన్నారు.

మెగా డిఎస్‌సి ఎప్పుడో?

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డిఎస్‌సి) నోటిఫికేషన్ కోసం క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఎదురుచూపులు చూస్తున్నారు. ఏ ప్రభుత్వమైనా ఐదేళ్లపాటు అధికారంలో ఉండే క్రమంలో డిఎస్‌సికి నోటిఫికేషన్ ఇస్తూ ఉండటం ఆనవాయితీగా వస్తోంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో నోటిఫికేషన్ ఇచ్చారు. దాదాపు 7,700 పోస్టులను భర్తీ చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లకాలంలో పాఠశాల విద్యపైన ప్రత్యేక దృష్టిపెట్టింది. ఎన్నో మౌళిక సదుపాయాలు కల్పించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పేద విద్యార్థుల సంఖ్యను పెంచింది. అయితే ఆ సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరాన్ని మర్చింది. ప్రభుత్వం రేషనలైజేషన్, స్కూళ్ల మ్యాపింగ్ పేరుతో ఉపాధ్యాయులపై పనిభారాన్ని పెంచిందనే విమర్శలు ఉన్నాయి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న టీచర్లతోనే పనిభారం పెంచి పనిచేయించుకుంటోందని విమర్శలు ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న బదిలీ ప్రక్రియ, ప్రమోషన్లు ముగిసిన తర్వాత ఎన్ని ఖాళీలు ఉన్నాయో చూసి డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెపుతోంది. అయితే వీటితో సంబంధం లేకుండానే నోటిఫికేషన్ ఇవ్వొచ్చని, ఇప్పటికే దాదాపు 25 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. 2018లో డిఎస్సి నోటిఫికేషన్ తర్వాత గత నాలుగేళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. కానీఏడాదికి దాదాపు మూడు వేల మంది చొప్పున టీచర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారని సమాచారం. రాష్ట్రంలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న డిఎస్‌సి ఆచరణకు నోచుకోవటం లేదు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా నేటికీ డిఎస్‌పి నోటిఫికేషన్ ఇవ్వలేదు. అదిగో..ఇదిగో డిఎస్‌సి అంటూ గతంలో మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్, ప్రస్తుత విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటనలు గుప్పిస్తున్నా నోటిఫికేషన్ విడుదలకు నోచుకోవటం లేదు. ఏపీలో పాఠశాల విద్యారంగంలో 50,677 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్రమంత్రులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయినా రాష్ట్రప్రభుత్వం మాత్రం మాత్రం ఎన్ని ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయనేది ఇతిమిద్దంగా ప్రకటించటం లేదు. ఫలితంగా ఏటేటా బీఈడీ, డీఈఈడీ, పండిత కోర్సులు చదివిన ఉపాధ్యాయులు ఉద్యోగాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ సంఖ్య ఏటేటా వేలల్లో పెరుగుతోంది. డిఎస్‌సికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే వేలాదిమంది వివిధ ప్రాంతాల్లోని కోచింగ్ సెంటర్లలో దీర్ఘకాలంగా శిక్షణ పొందుతున్న వారూ ఉన్నారు. వీరంతా ఉద్యోగ ప్రయత్నంలో ప్రభుత్వ దయకోసం ఎదురుచూపులు చూస్తున్నారు.

నాలుగేళ్లుగా ఒక్క డిఎస్సీ లేదు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లకాలంలో ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించలేదు. ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయిలో పరిశీలిస్తే బడుల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు కూడా ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. హైస్కూళ్లు సబ్జెక్టు టీచర్ల కొరతతో నడుస్తున్నాయి. ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారు. పేరుకు బైజూస్, ఆంగ్ల మాధ్యమం, సీబీఎస్ఈ వంటివి ప్రవేశపెట్టిన తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకపోవటంతో విద్యాప్రమాణాలు తగ్గిపోతున్నాయి.

50,677 పోస్టుల సంగతేంటీ?

ఆంధ్రప్రదేశ్‌లోనూ అభ్యసన సామర్ధ్యాలు 2012 సంవత్సరం స్థాయికి పడిపోవడాన్ని అసర్-2022 నివేదిక స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మన బడి, నాడు-నేడు పథకంతో పాఠశాలల కార్పొరేట్ రూపాన్ని తీసుకొచ్చామంటూ ప్రభుత్వం గణాంకాలతో సహా ఆర్భాటంగా చెబుతుండటం తెలిసిందే. కానీ ఉపాధ్యాయుల నియామకాల గురించే స్పందించకపోవటం, కొరత ఉండటంతో విద్యాప్రమాణాలు తగ్గుతున్నాయి. ఏటేటా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించినా నేటికీ ఇవ్వలేదు. ఇస్తారని ఎదురుచూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. భారత పార్లమెంట్‌లో ప్రకటించిన అధికారిక లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 50,277 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ కొత్తగా ఒక్క పోస్టు భర్తీ చేయలేదు. పైగా ఉన్న ఉపాధ్యాయులనే సర్దుబాటు చేసి, జీవో 117, 124 లను అనుసరించి పాఠశాలలను విలీనం చేసి పాఠశాలల సంఖ్యను కుదించడం వేగంగా జరుగుతోంది. ప్రభుత్వం ఐదోఏట ప్రవేశించినా డిఎస్‌సి నియామకాలు జరగలేదు. 2018లో అప్పటి ప్రభుత్వం 7000 పోస్టులతో నిర్వహించింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విలీనం పేరుతో పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడం ద్వారా ఉపాధ్యాయ పోస్టులను తగ్గించింది. గత ప్రభుత్వాల కాలంలో 1996, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2018 సంవత్సరాలలో వరుసగా డిఎస్‌సిలు నిర్వహించి 1.45 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. అంటే ఇప్పుడు సర్వీసులో ఉన్న 70 శాతం మంది ఉపాధ్యాయులు గత ప్రభుత్వ హయాంలో నియమింపబడిన వారే. వైసిపి ప్రభుత్వ హయాంలో 2023 వరకూ ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదు. తాజాగా ఇటీవల జరిగిన విద్యాశాఖ సమీక్షలో సుమారు 10వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేస్తామంటూ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిఎస్‌సికి నోటిఫికేషన్ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో, ఎన్ని పోస్టులు అందులో ప్రకటిస్తుందో అనే ఆందోళనలో నిరుద్యోగ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

డాక్టర్ విజిఆర్‌కు ఎన్టీఆర్ శత జయంతి పురస్కారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ చలనచిత్ర నటుడు, పద్మశ్రీ బ్రహ్మానందం చేతులు మీదుగా నటసార్వభౌమ డాక్టర్ ఎన్టీఆర్ శతాబ్ది పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విజయవాడ మొగల్రాజపురానికి చెందిన ప్రముఖ మధుమేహ వ్యాధి వైద్య నిపుణులు వేణుగోపాల రెడ్డి(వీజీఆర్) అన్నారు. శనివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఇటీవల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ శతాబ్ది పురస్కారాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఒక మహానటుడు పేరుతో ఏర్పాటు చేసిన ఇటువంటి పురస్కారాలు పొందినప్పుడు వత్తిపరంగా మరింత బాధ్యతగా పనిచేయాలనే మానసిక శక్తి పెరుగుతుందన్నారు. గడచిన రెండు దశాబ్దాలుగా మధుమేహ వ్యాధి నివారణకు విద్యాసంస్థల్లో దాదాపు పది లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం, నాలుగు వేల అవగాహన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి లక్షలాది మందికి మధుమేహ వ్యాధి బారినుండి ఏ విధంగా బయటపడొచ్చనే దానిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యటించి వ్యాధి నివారణ కోసం విశేషంగా కషి చేయడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాల నిర్వహణ, వ్యాధి నియంత్రకు సంబంధించి రూపొందించిన డాక్టర్ వీజీఆర్ డయాబెటిస్ పుస్తకాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 8లక్షల మందికి ఉచితంగా అందజేయడం ద్వారా తనకు ఎన్టీఆర్ సెంటినరి పురస్కారం లభించినట్లు డాక్టర్ వీజీఆర్ తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం 40 వేల మొక్కలను కడియం నర్సరి నుంచి తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోనూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పురస్కారం అందుకోవడం ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.

సంతూర్ రాయల్ శాండల్ సోప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ బ్రాండ్ సంస్థ సంతూర్ రాయల్ శాండల్ సబ్బును విడుదల చేసినట్లు కంపెనీ ప్రతినిధి రాజేష్ ఖన్నన్ ఒక ప్రకటనలో తెలిపారు. మృదువైన చర్మానికి, అద్భుతమైన సువాసన అందించే విధంగా రూపొందించినట్లు తెలిపారు. సమకాలీన, ఆధునిక, అనుభూతిని అందించే విధంగా సరికొత్తగా తీసుకువచ్చినట్లు తెలియచేశ్శారు. ఈ సబ్బులో వంద శాతం నిజమైన గంధం, గంధపు నూనె, గంధపు పొడి రెండు కలిపి ఉంటాయన్నారు. సున్నితమైనచర్మం ఉన్నవారు వినియోగించుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. డెర్మటోలాజికల్‌గా ఈసబ్బును పరీక్షించినట్లు తెలిపారు.

అమెజాన్‌లో క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అమెజాన్ పదో వార్షికోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన అమెజాన్ డాట్ ఇన్‌లో షాపింగ్ చేసే వినియోగదారులు 10 శాతం క్యాష్‌బ్యాక్‌ను పొందే అవకాశం ఉంటుందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ బిజినెస్ మేనేజర్ మనీష్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకలలో వినియోగదారులు, విక్రేతలు, ఉద్యోగులు, భాగస్వాములు, అందరినీ భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ:ంతోనే క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు కనీసం రూ.వెయ్యి లావాదేవీలపై పది శాతం క్యాష్‌భ్యాక్‌ను రూ.250 వకు రాయితీని పొందే అవకాశం ఉందన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఆఫర్లను తీసుకురానున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.